

మహిళా సాధికారతపై అవగాహన

మాట్లాడుతున్న అధ్యాపకురాలు

ప్రజాశక్తి-కందుకూరు :టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత విభాగం తరపున స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా మహిళా సాధికారత విభాగాన్ని సోమవారం పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసన సమావేశంలో ప్రసంగించిన రసాయన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కె.వి పద్మావతి మహిళా సాధికారత విభాగంలో ఉన్న టైలరింగ్, కుట్లు ,అల్లికలు, హ్యాండీక్రాఫ్ట్స్ తయారీ, బ్యూటిషియన్ కోర్స్ మొదలైన వాటిని నేర్చుకోవడంతో పాటు ఆడపిల్లలు సమాజంలో మిక్కిలి జాగ్రతతో మెలగవలెనని హితవు పలికారు. జువాలజీ అధ్యాపకులు డాక్టర్ ఐ అనూష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహిళా సాధికారత విభాగ కార్యకలాపాలలో పాలుపంచుకోవాలని, విజ్ఞానాన్ని పెంపొం దించుకోవాలని తెలిపారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె. సుజాత, మహిళా సాధికారత కన్వీనర్ షేక్ షానాజ్ బేగం మాట్లాడారు. జంతు శాస్త్ర అధ్యాపకులు ఎం. జ్యోతి ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కన్వీనర్ ,వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ కరుణ కుమార్ ఉన్నారు.

న్యాయం కోసం పేదల పరుగులు..!

నామమాత్రంగా 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సమస్యల పరిష్కార వేదిక షరా మామూలుగానే కనిపిస్తుంది. ఒకప్పుడు ప్రభుత్వం ప్రతి సోమవారమూ గ్రీవెన్స్ డే కార్యక్రమం పేరుతో నిర్వహించేది. పదే పదే సమస్యలు ఉన్నతాధికారుల వద్దకు వస్తుండేవి. ప్రధానంగా రేషన్‌కార్డు, భూ సమస్యలు, విద్యా, ఆరోగ్య, వ్యక్తిగత సమస్యలు అధికారుల దృష్టికి వస్తున్నాయి. క్రింద స్థాయి నుంచి కాకుండా కొందరు నేరుగా ఉన్నతాధికారుల వద్దకు వస్తున్నారు. మళ్లీ తహశీల్దారులు, ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. క్రింద స్థాయిలో అధికారపార్టీ నేతల ఏది చెబితే అదే సాగుతుండంతో నిరుపేదలు, అబాగ్యులు ప్రతి సోమవారమూ సుధూర ప్రాంతాల నుంచి వస్తుంటారు. కూలీ పనులు పోగొట్టుకొని, ఖర్చులు పెట్టుకొని వస్తున్నారు. అక్కడే ఉన్న అయా శాఖల అధికారులకు కలెక్టర్, ఇతర అధికారులు ఆదేశాలిస్తున్నారు.కొందరు నేరుగా రాష్ట్ర టిడిపి కార్యాలయంలో గ్రీన్సడే నిర్వహిస్తున్నారు. అక్కడొచ్చిన సమస్యలను జిల్లా స్థాయి అధికారులకు పంపుతున్నారు. ఆర్థిక పరమైన అంశాలను పరిష్కరించే పరిస్థితి లేకపోయినా ఇతర అంశాలపై ఉన్నతాధికారులు దృష్టిపెడుతున్నారు.

ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. కలెక్టర్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలు రీఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. . ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు ప్రభుత్వం విధించిన గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సరైన కారణం లేకుండా తిరస్కరించొద్దని చెప్పారు. కావలి తహశీల్దారు కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న చలంచర్ల సాయిబాబా ఉద్యోగ విషయంలో ఎస్ఆర్ విషయంలో న్యాయం చేయాలని యానాదుల సంక్షేమ సంఘం నాయకులు కెసి పెంచయ్య కలెక్టర్‌ను కోరారు. రైతుల సమస్యపై కోటిరెడ్డి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలపై ఏ కరువు పెట్టారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ కన్నమనాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి, రవాణా శాఖ ఉప కమిషనర్ చందర్, ఆర్‌టిసి రీజినల్ మేనేజర్ విజయరత్నం, జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి. రామారావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు. ఎస్‌పి జి.కృష్ణకాంత్ సోమవారం తన కార్యాయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక నిర్వహించారు. 80 మంది ఫిర్యాదులు చేశారు. వచ్చిన ప్రతి అర్జీపై స్పందించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా ఆర్థిక మోసాలు ఆయన దృష్టికొచ్చాయి. ధనలక్ష్మీపురంకు చెందిన వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని రూ.8.61 లక్షలు మోసం చేశారని ఫిర్యాదు చేశారు. అయ్యప్పగుడి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని రూ.3 లక్షలు,మరో వ్యక్తి వద్ద రూ.1.20 లక్షలు మోసం చేశారని ఫిర్యాదు చేశారు. అనంతసాగరంకు చెందిన మహిళల తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానని చెప్పి రూ.60 లక్షలు నగదు తీసుకొని మోసం చేశారని ఫిర్యాదు చేశారు. సంగం మండలంకు చెందిన కొండయ్యతోపాటు కొందరు రైతులు మహేష్‌రెడ్డి రూ.22 లక్షలు ధాన్యం తీసుకొని నగదు ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు. కలెక్టర్, ఎస్‌పి నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు పేదలు క్యూ కడుతున్నారు. వ్యక్తిగత ఇబ్బందులు అధికంగా వస్తున్నాయి.

కలెక్టర్‌కు వినతి పత్రం అందిజేస్తున్న గిరిజన నాయకులు

ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న ఎస్‌పి కృష్ణకాంత్

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి-ముత్తుకూరు : ముత్తుకూరు నుంచి మామిడిపూడికి వెళ్లే రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిఐటియు ఆటో యూనియన్ మండల నాయకులు ఎంపిడిఒకు వినతిపత్రం సమర్పించారు. ముత్తుకూరు నుండి ఆర్ అండ్ ఆర్ కాలనీ వరకు రోడ్డు గుంతలు పడి వాహనదారులు పాదచారులు విద్యార్థులు వ్యాపా రస్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఎ ప్రతినిత్యం ఈ రోడ్డు మార్గాన పరిశ్రమలకు వెళ్లే కార్మికులు ఆటోలు స్కూటర్లు స్కూల్ బస్సులు అనేక ప్రమాదాలకు గురవుతున్నాయని తెలిపారు. కొద్దిపాటి వర్షానికి చెరువుల్లా తలపించే విధంగా ఈ రోడ్లు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గుంతలమయమైన ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలన్నారు. సోగా వెంకటేశ్వర్లు, ఈదురు శ్రీనివాసులు, శంఖవరం సుధాకర్, డి.హాజరత్, దిలీప్ కుమార్, ఏడుకొండలు పాల్గొన్నారు.

విరాళాలు సేకరణ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలో వరదలలో అల్లాడుతున్న ప్రజల సహాయం కోసం ప్రజల వద్ద నుండి సోమవారం విరాళాలు సేకరించారు. సిపిఎం పట్టణ కమిటీ నాయకులు ఎస్.కె ముస్వర్ సుల్తానా, ఎస్ పవన్ కుమార్, ఎస్ కే మల్లికా ,ఎం పద్మ పాల్గొన్నారు. ప్రజల వద్ద సేకరించిన విరాళాలను సిపిఎం జిల్లా కమిటీ ద్వారా విజయవాడ వరద బాధితులకు పంపించారు. విరాళాలు ఇచ్చిన కందుకూరు పట్టణ ప్రజలకు సిపిఎం కందుకూరు పట్టణ కమిటీ ధన్యవాదాలు తెలిపింది.

అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు : కలెక్టర్

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

ప్రజాశక్తి -నెల్లూరు :ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను పరిష్కరించ డానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాదలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులు ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆశా వర్కర్ల సమస్యలపై ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. జెడ్‌పి సిఇఒ కన్నమనాయుడు, జిల్లా పంచా యతీ అధికారి సుస్మితారెడ్డి, రవాణా శాఖ ఉపకమిష నర్ చందర్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయరత్నం, జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి. రామారావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ శర్మద పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అనధికార కట్టడములు, కాలువల పూడికలు, ఆస్తి పన్నులకు సంభందించిన అంశాలపై ప్రజల నుంచి అందుకున్న సమస్యలకు నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఆరోగ్య శాఖాధికారి, ఈ.ఈ.సంజయ్,సిటీ ప్లానర్ దేవీ కుమారీ, మేనేజర్ ఇనాయతుల్లా పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో..

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 80 ఫిర్యాదులు బాధితుల నుంచి స్వీకరించామని, వాటన్నిటిపై విచారణ చేపట్టి చట్టపరమైన న్యాయం చేస్తామని ఎస్ పి జి కష్ణ కాంత్ పేర్కొన్నారు. సోమవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించామన్నారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ .సౌజన్య , లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

కల్వర్టు పగులగొట్టారని ఫిర్యాదు

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని ఓగూరు గ్రామం ఆది ఆంధ్రకాలనీకి కి వెళ్లే దారిలో ఉన్న పైప్ కల్వర్టును గ్రామానికి చెందిన అల్లం రాధయ్య అనే వ్యక్తి సోమవారం ధ్వంసం చేశాడని కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజకు ఫిర్యాదు చేశారు. ఓగూరు చేరువుకి నీటిని సరఫరా చేసే కాలవ పైన అన్ని అనుమతులతో చిన్నపాటి కల్వర్టును తాము నిర్మించుకునాము. దాని ద్వారా కాలనీకి రాకపోకలు సాగిస్తున్నామని సబ్ కలెక్టర్ కిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల కిందట నిర్మించుకున్న కల్వర్టుని రాధయ్య రాజకీయ కారణాలతో పగలగొట్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాము కల్వర్టు పగలగొడుతున్న విషయాన్ని కందుకూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇద్దరు కానిస్టేబుల్ అక్కడకు వచ్చి రాధయ్యతో మాట్లాడి వెళ్లిపోయారని పేర్కొన్నారు. వెంటనే కల్వర్టు పగలగొట్టిన రాధయ్యపై చర్య తీసుకొని తిరిగి కల్వర్టు నిర్మాణం చేయించాల్సిందిగా సబ్ కలెక్టర్‌కిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

వరద బాధితులకు 'పర్వతరెడ్డి' చేయూత

నెల వేతనం అందజేసిన ఎంఎల్‌సి

ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు :ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి దాతృత్వం చాటుకున్నారు. ఎంఎల్‌సిగా తనకు వచ్చే ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇస్తున్నట్లు సోమవారం వెల్లడించారు. విజయవాడ వరద బాధితుల్లో ఎంతోమంది ఆహారానికి ఇబ్బంది పడుతున్న తీరు తనను కలిచివేసిందని, అందుకే వరద బాధితులను ఆదుకునేందుకు తన వంతు సాయంగా ఒక నెల వేతనం రూ1,75, 000 చెక్కును వైసిపి లెజిస్లేచర్ విభాగానికి అందజేసినట్లు ఆయన తెలిపారు.

కమిటీ ఆమోదయోగ్యం కాదు..

ప్రజాశక్తి నెల్లూరు :ఎఐసిసి విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆమోదయోగ్యమైనది కాదని నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు కొండా.అనిల్ కుమార్ పేర్కొన్నారు.ఈ మేరకు గత శనివారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి.వేణుగోపాల్ విడుదల చేసిన రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి కొంతమంది సిడబ్ల్యుసి సభ్యుల పైరవీల సహకారంతో కొంత మంది అనర్హులకు, కాంగ్రెస్ పార్టీలో నాయకులుగా ఉంటూ ఇతర పార్టీలకు కోవర్టులుగా పనిచేసే చాలా మంది లోపాయకారి వ్యక్తులకు రాష్ట్ర పదవులు వరించడం బాధాకరమన్నారు. ఇలాంటి చర్యల వల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కొల్పోతుందనేందుకు సంకేతాలని విమర్శించారు.

వైసిపి పాలనలో అరాచకత్వం : అజీజ్

ప్రజాశక్తి - నెల్లూరు :రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లలో వైసీపీ పాలన టెర్రరిస్టు పాలన తలపించే విధంగా ఉన్నదని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు షేక్ అబ్దుల్లాజీస్ విమర్శించారు. .సోమవారం ఈ మేరకు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేస్తే రాష్ట్ర ప్రజలందరూ ఖండించారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బాబుకు మద్దతుగా సంఘీభావం ప్రకటించాయన్నారు. చంద్రబాబును అరెస్టు చేయడమే పెద్ద తప్పు అన్నారు. అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు.

ఆలయ భూములకు వేలం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని వరిగొండ దేవలాలమిట్ట ప్రాంతంలో గ్రామంలో ఉన్న జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానం, శ్రీరామ మందిరం మాగాణి భూముల బహిరంగ లీజు వేలం పాటలు సోమవారం నిర్వహించారు. ఆలయాల కార్యనిర్వహణాధికారి తాతా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ వేలం పాటలు జరిగాయి. వేలం పాటలలో శ్రీ జ్వాలాముఖి ఆలయానికి చెందిన 6 ఎకరాల 59 సెంట్లు సెంట్లు, శ్రీరామ మందిరానికి చెందిన 12ఎకరాల 19 సెంట్ల కు గాను, కౌలుదారులు హెచ్చు పాట ద్వారా భూములు కౌలుకు పొందారు. శ్రీ జ్వాలాముఖి ఆలయ భూముల నుంచి గత సంవత్సరం కంటే అదనంగా లక్ష 16 వేలు రాగా, శ్రీరామ మందిరానికి 2 లక్షల 96, 500లకు పాడుకున్నారు. రామమందిరం భూములకు సంబంధించి 83 వేల ఐదు వందలు పెరిగినట్లు ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం శ్రీ జ్వాలాముఖి ఆలయం హుండీని లెక్కించారు. టీడీపీ నాయకులు కోడూరు శ్రీనివాసుల రెడ్డి, (చిన్న బాబిరెడ్డి), గండవరపు శ్యామలమ్మ, హరికృష్ణా రెడ్డి, కర్పూరం శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు కృష్ణ ప్రసాద్ ఉన్నారు.

రాష్ట్ర కమ్మర తెగ ఛైర్మన్‌గా వెంకట సుబ్బారావు

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్ర కమ్మర తెగ కమిటీ ఛైర్మన్‌గా పట్టణానికి చెందిన సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి కంద్రాతి వెంకట సుబ్బారావును, ప్రధాన కార్యదర్శిగా కంద్రాతి సుధాకర్ ఎన్నికయ్యారు. తిరుపతి జిల్లాలో సోమవారం ఒంగోలు గిరిజనభవన్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కమ్మర తెగ సంక్షేమ కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి పలువురు అభినందనలు తెలిపారు.

వరద బాధితులకు ఆపన్నహస్తం

పలువురు విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పిలుపు మేరకు విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు వస్తున్నారు.ఉలవపాడు మండలం చాకిచెర్ల పంచాయతీ సర్పంచ్ వీరమల్లు విజయమ్మ కుమారుడు సురేష్ బాధితుల కోసం రూ. 10 వేల విరాళాన్ని సోమవారం అందించారు. కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పొడపాటి సుధాకర్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. చాకిచెర్ల గ్రామ టిడిపి అధ్యక్షుడు మిరియం మల్లికార్జున పాల్గొన్నారు.

ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ రూ. లక్ష విరాళం

విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.1.00116 అందజేసినట్లు ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ ప్రకటించింది. సోమవా రం కలెక్టర ఏ .ఆనంద్ కు ఎన్ జి ఓఅసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు ఆధ్వర్యంలో చెక్కును అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి ప్రమాదకర విపత్తులు సంభవిం చినపుడు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయం చేసిన జిల్లా ఏ పీ ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ నాయకులకు అభినందనలు తెలిపారు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు,జిల్లా సహాధ్యక్షులు ఎన్. ఆంజనేయవర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.రామకష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు మధు,జిల్లా సంయుక్త కార్య దర్శులు ఈ.విజయకుమార్,ఎల్.పెంచలయ్య,జి.సువర్ణ,రాష్ట్ర మహిళా కో చైర్పర్సన్ స్వర్ణలత,మహిళా జిల్లా చైర్ పర్సన్ యు. చిన్నమ్మ,రాపూరు తాలుకా అధ్యక్షులు టి. మల్లికహర్జున,నెల్లూరు నగర కోశాధికారి సురేష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి జనార్ధన్,నగర ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు చెక్కు అందజేస్తున్న ఎపిఎన్‌జిఒస్ నాయకులు

ముంపు ప్రాంతాల్లో 'ఇంటూరి' పర్యటన

ప్రజాశక్తి-కందుకూరు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి సోమవారం విజయవాడ పరిధిలోని వరదముంపు ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా మైలవరం నియోజకవర్గం, విజయవాడ రూరల్ పరిధిలోని గొల్లపూడి వంతెన, జక్కంపూడి హౌసింగ్ కాలనీల్లో ముమ్మరంగా పర్యటించారు. మోకాలు లోతునీళ్లలోనే ప్రతి ఇంటికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న నిత్యవసర వస్తువులు సరిగ్గా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తమ ప్రాంతంలో మొదటి అంతస్తులు మొత్తం పూర్తిగా నీటిలో మునిగిపోయాయని పలువురు మహిళలు చెబుతూ వారం నుంచి తాము అనుభవించిన బాధలన్నీ నాగేశ్వరరావుతో పంచుకున్నారు.

మంత్రులతో కలిసి పర్యటన :అదే రోజు సాయంత్రం మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామితో కలిసి ఇంటూరి నాగేశ్వరరావు వైఎస్ఆర్ కాలనీలో పర్యటించారు. ప్రతి వీధికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. నష్టపరిహారాన్ని వీలైనంత త్వరగా అంచనా వేసి బాధితులను ఆదుకుంటామని మంత్రులు భరోసా ఇచ్చారు.

సహాయక చర్యల్లో ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

నెల్లూరు :కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సోమవారం విజయవాడ నగరంలో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు.విజయవాడ వెస్ట్ నియోజకవర్గంలోని 54 వ డివిజన్ పరిధిలో వించ్ పేట, మహంతి పురం, గాంధీ బొమ్మ ప్రాంతాల్లో పర్యటించిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రభుత్వం సమకూర్చిన రేషన్‌ను ప్రజలకు అందజేశారు. స్థానికులకు కూరగాయలు, పండ్లు, మెడిసిన్స్, పాలు అందించారు.

ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

సబ్ కలెక్టర్‌కు 'ఇంటూరి' శుభాకాంక్షలు

సబ్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తిరుమణి శ్రీ పూజని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో సమస్యలు, ఇతర అంశాలపై చర్చించారు. మరోవైపు కందుకూరు మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కొర్రపాటి అనూష ఎంఎల్ఎ నాగేశ్వరారావుని బడేవారిపాలెంలోని ఆయన ఇంటివద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.

టిడిపి గూటికి చాకిచర్ల సర్పంచ్

ప్రజాశక్తి-కందుకూరు :వైసిపి మద్దతుతో గెలిచిన ఉలవపాడు మండలం, చాకిచెర్ల పంచాయతీ సర్పంచ్ వీరమల్లు విజయమ్మ సోమవారం టిడిపిలో చేరారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు. సర్పంచ్‌తో పాటు 10 వ వార్డు సభ్యుడు ప్రళయకావేరి అంకయ్య, వైసిపి నాయకులు తోట వెంకటనారాయణ తదితరులు పార్టీలో చేరారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావుపై నమ్మకం, ఆయన కల్పిస్తున్న భరోసాతో టిడిపిలో చేరుతున్నామని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా పార్టీలో చేరినవారు ఎంఎల్ఎను సత్కరించారు. పంచాయతీ అభివృద్ధికి సహకారం ఇస్తానని హామీ ఇచ్చారు. చాకిచెర్ల గ్రామ టిడిపి అధ్యక్షుడు మిరియం మల్లికార్జున ఉన్నారు.

ఎంఎల్ఎను సత్కరిస్తున్న దృశ్యం

వరద సహాయక చర్యల్లో ప్రభుత్వ వైఫల్యం

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దాన్ని కప్పి పుచ్చుకోవడానికే సిఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. ముందస్తు జాగ్రత్తల్లోనే కాకుండా, సహాయక చర్యల్లో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని స్పష్టం చేశారు. ఎంతసేపూ గత ప్రభుత్వాన్ని, జగన్‌ను నిందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని, తమ పార్టీ నేతలను టార్గెట్ చేసి కేసులతో వేధించడం సిఎం చంద్రబాబు దినచర్యగా మారిందని దుయ్యబట్టారు. బుడమేరుకు సరిగ్గా 60 ఏళ్ల క్రితమే వరద వచ్చి అప్పట్లోనే పది మంది మరణించిన విషయాన్ని ప్రస్తావించిన కాకాణి, ఇవన్నీ చంద్రబాబుకు తెలియదా? అని ప్రశ్నించారు.చంద్రబాబు.. రియల్ టైం గవర్నెన్స్ అంటారు. మరి ఇవన్నీ ముందే ఎందుకు పసిగట్టలేదనిప్రశ్నించారు. కృష్ణానదిపై ఫ్లాష్ ఫ్లడ్స్ వస్తే ఫ్లడ్ కుషన్ ఎందుకు చేయలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. ఇరిగేషన్ శాఖ ప్రభుత్వానికి అలెర్ట్ ఇచ్చినా చంద్రబాబుకు ప్రజల ప్రాణాలంటే లెక్కలేకపోవడం వల్లే ఇంతమంది ప్రాణాలు కోల్పోయారని, ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనన్నారు. లక్షలాది జనాన్ని గాలికొదిలేసి, చంద్రబాబు మాత్రం తన అక్రమ కట్టడం నుంచి పారిపోయి కలెక్టరేట్‌ను పునరావాస కేంద్రంగా మార్చుకున్నా రన్నారు. జనాన్ని మాత్రం తరలించలేదని, పైగా తన ఇల్లు మునిగిపోయిందంటే పరువు పోతుందని కలెక్టరేట్‌లో ఉంటూ కలరింగ్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. వర్షాలు, వరదల వల్ల ఉద్యానపంటలు లక్షలాది ఎకరాలు నీట మునిగాయన్నారు. గతంలో తమ ప్రభుత్వంలో ఇలా జరిగితే, వెంటనే రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. చంద్రబాబు తక్షణమే రైతులకు న్యాయం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ఘనంగా గణేశ్ నిమజ్జనం

ప్రజాశక్తి -గుడ్లూరు : వినాయక చవితి సందర్భంగా గుడ్లూరులో సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహ ఊరేగింపు సందర్భంగా విప్లవ గీతాలు అందరని ఆకట్టుకున్నాయి. సోమవారం సాయంత్రం గుడ్లూరు ప్రధాన మెయిన్ బజార్లో మిట్టపాలెం, కమ్మ పాలెం తదితర ప్రాంతాల్లో ఈ ఊరేగింపు సాగింది. వినాయకుని ఊరేగింపులో తొలిసారిగా విప్లవ గీతాలు ఆలపించారు. ప్రజా సంఘాల నాయకులు కె వెంకయ్య ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు 60 మంది పాల్గొన్నారు. అన్నదానం కార్యక్రమం భారీ ఎత్తు నిర్వహించారు. రామాయపట్నం దగ్గర సముద్రంలో వినాయకుని విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు బయలుదేరి వెళ్తున్న సందర్భంగా గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

ఉలవపాడు : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉలవపాడు మండలంలో గ్రామ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకుడు విగ్రహాలకు ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. మూడో రోజు వినాయకుని ట్రాక్టర్లు మీద ప్రత్యేక అలంకరణతో మేళ తాళాలతో గ్రామ పురవీధుల్లో వందలాది భక్తుల సందడితో కరేడు సముద్రంలో వినాయకుడి విగ్రహాలను నిమర్జనం చేశారు. ఉలవపాడు పోలీసులు ప్రత్యేక నిదా ఏర్పాటు చేసి నిమజ్జనల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

తోటపల్లిగూడూరు :అదాని కృష్ణపట్నం పోర్టులో సోమవారం గణేష్ నిమజ్జన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పోర్ట్ అడ్మిన్ భవనంలో ఏర్పాటు చేసిన గణేష్ ప్ర తిమకు మూడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ నిమజ్జన వేడుకల్లో ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఇఒ జీజేరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాద స్వీకరించారు. అదాని కృష్ణపట్నం పోర్టు పోర్ట్ సిఓఓ రాజన్ బాబు, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జీ వేణు గోపాల్, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అత్యంత వైభవంగా గణేష్ నిమజ్జనం వేడుకను నిర్వహించారు. కార్యక్రమంలో అడ్మిన్ ఏజీఎం గంగా సతీష్, పుచ్చలపల్లి శ్రీనివాసులు, రాజేష్ యాదవ్, వివిధ విభా గాల హెచ్ ఓడిలు, అడ్మిన్ టీం, పోర్టు ఉద్యోగులు, కార్మి కులు పాల్గొన్నారు.

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలెఓ..

ప్రజాశక్తి-కందుకూరు : వినాయక చవితిని పురస్కరించుకొని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో గత శనివారం ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం నిమజ్జన ఉత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. యాజమాన్యం, కుటుంబ సభ్యులతో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు కోలాహలంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలేజీ ప్రధాన భవనం వద్ద కరస్పాండెంట్ కంచర్ల రామయ్య విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కుటుంబ సభ్యులు డాక్టర్ విజయ్ శ్రీనివాస్, ఇంద్రా దేవి, సరిత, ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ వినాయకునికి నివేదన సమర్పించారు.

ఎంఎల్‌సి శ్రీకారం : శనివారం రామయ్య ఓపెన్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన గణనాధునికి ఎంఎల్‌సి డాక్టర్ శ్రీకాంత్ దంపతులు తొలి పూజ చేశారు. అనంతరం ప్రతిరోజు ఉదయం- సాయంత్రం పూజారి కోదండ రామాచార్యులు అష్టోత్తర పూజలు సోమవారం ఉదయం వరకు నిర్వహించారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ విజయ శ్రీనివాస్, అధ్యాపకులు బాల బ్రహ్మ చారి, డాక్టర్ శైలేష్ పాల్గొన్నారు.

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో..

11వ డివిజన్‌లో మహిళా శాఖ మహాసభ

ప్రజాశక్తి-నెల్లూరు : 11వ డివిజన్ మహిళా శాఖ మహాసభ సోమవారం మధ్యాహ్నం 4 గంటల నుండి ఎన్‌టిఆర్ నగర్‌లో నిర్వహించారు. నిర్వహించిన ఈ మహాసభల్లో 11వ డివిజన్ మహిళా శాఖ నూతన కార్యదర్శిగా ఎన్.ఆదిలక్ష్మిని, ముగ్గురు సభ్యులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అదేవిధంగా అక్టోబర్ 20-21 తేదీల్లో జరిగే నగర మహాసభకు ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఎం నగర కమిటీ సభ్యులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఉమ్మాయిపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ముగ్గులు, క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను డబ్బుగొట్టు తిరుపతయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా పోటీలలో గెలుపొందినవారికి ప్రథమ బహుమతిగా రూ.3016, ద్వితీయ బహుమతి రూ.2016, తృతీయ బహుమతి రూ.1016లను ఆయన అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విజయవాడ వరద బాధితుల సహాయార్థం తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో విరాళంలు సేకరించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రూ.4లక్షలు చెక్కును సిఎం సహాయ నిధికి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా బోధనలోనే కాకుండా సామాజిక బాధ్యత ఇలాంటి కార్యక్రమాలు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం చేయడం అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చెరుకూరి పూర్ణచంద్రరావు, కైతేపల్లి దాస్, రాష్ట్ర కార్యదర్శి తల్లపనేని రామారావు, కొత్తగొర్ల వెంకట్ రావు, మోహన్రావు, యనమల ఆంజనేయులు, రవీంద్ర, కొమ్మి నారాయణ, రేపూడి శ్రీనివాస్, మేడా రామలింగయ్య, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : విజయవాడ వరద బాధితులకు సహాయం చేయడానికి మెప్మా సిబ్బంది ముందుకొచ్చారు. ఈ సందర్భంగా గ్రూప్ సభ్యుల నుంచి సేకరించిన నగదును మెప్మా ఎమ్‌డి సహాయనిధికి రూ.59,500 అందజేశారు. నిత్యావసర సరుకులు, వాటర్ బాటిళ్లు, బిస్కెట్లు మెప్మా సిబ్బంది మెప్మా పిడి రవీంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా మెప్మా సిఎంఎం హర్షితను, సిఇఒ నర్మదాను, ఆర్‌పిలను అభినందించి ప్రతిఒక్కరూ విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలనిసూచించారు.

'పొలం పిలుస్తోంది' వాయిదా..

ప్రజాశక్తి-ఉదయగిరి : పొలం పిలుస్తోంది.. కార్యక్రమం వాయిదా పడినట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు పి.చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 మంగళవారం నుండి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమం కోస్తాలో తుపాను కారణంగా వాయిదా పడినట్లు ఆయన తెలిపారు. 24వ తేదీ పొడిగించిన వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు త్వరలోనే ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం తదుపరి షెడ్యూల్ తేదీల వివరాలను తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని మండల రైతులు గుర్తించుకోవాలని ఆయన కోరారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి డివిజన్ పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు, ప్రగతి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ పిడుగు వెంకటరమణయ్య తండ్రి పిడుగు తిరుపాలయ్య 5వ వర్ధంతి సందర్భంగా సోమవారం కావలికొండ గిరిజన కాలనీలోని పేదలకు అన్నదానం 'సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన రావు ఆధ్వర్యంలో బిర్యాని పొట్లాలు అందజేశారు. కార్యక్రమంలో పిఎంపి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు షేక్.బాషా మాట్లాడుతూ రమణయ్య, వారి కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా తండ్రిని గుర్తించుకొని వారిపేరుపై అన్నదానం, సేవా కార్యక్రమాలు చేయడం, సంతోషకరమని, హర్షణీయమని తెలిపారు. ప్రతిఒక్కరూ తల్లిదండ్రులను, గుర్తించుకొని వారి పేరు మీద మంచి సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. అన్నదానం సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదనరావు, ఒట్టూరు మస్తానయ్య, ఘంటసాల రామచంద్రయ్య, బైట్ టు హెల్ప్ రమేష్, లోకేశ్వర్ మాలకొండారెడ్డి తదితరులుపాల్గొన్నారు.

బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఏర్పేడు జాతీయ రహదారిపై బూదవాడ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైక్ పై వెళుతున్న పాదిలి వెంకటేశ్వర్లు పాదిలి నాగార్జున, తంబలూరు నరేష్ బైక్ పై వెళ్తూ రోడ్డుపై నడిచి వెళుతున్న బూదవాడ గ్రామానికి చెందిన బేరి రామచంద్రయ్యను ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ప్రమాద స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేశారు.

వేడుకగా వినాయక ఉత్సవాలు

- పటిష్ట బందోబస్తు నిర్వహించిన పోలీసులు - విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గత మూడు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుడు సోమవారం నిమజ్జనోత్సవానికి తరలి వెళ్లారు. వినాయకచవితి సందర్భంగా మండపాల్లో ప్రతిష్టించిన గణనాథుని విగ్రహాలకు అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం నిమజ్జనోత్సవానికి తరలించారు. బాణాసంచా, తప్పెట్లు, తీన్మార్, రంగుల చల్లుకోవడం, చిందుల నడుమ నిమజ్జన యాత్ర శోభాయమానంగా జరిగింది. పట్టణంలోని పిడుగు రంగయ్య వీధి, జెఆర్‌పేట ఎక్సటెన్షన్ ఏరియా, నాగేంద్రపురం, తోటవీధి, చల్లవీధి తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలను నిమజ్జనోత్సవానికి తరలించారు. డిజె సంగీతానికి యువకుల నృత్యాలు, రంగులు చల్లుకుంటూ పాల్గొనడం విశేషం. ఆత్మకూరు డిఎస్‌పి కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో సిఐ గంగాధర్ రావు, ఎస్‌ఐ జిలానీలు నిమజ్జనోత్సవంలో ఎలాంటి అవరోధాలు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. లైటింగ్ తగిన బందోబస్తు మధ్య విగ్రహాల నిమజ్జనోత్సవ కార్యక్రమాలు సజావుగా సాగాయి. నిమజ్జనోత్సవ సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా ఏఇ మన్యనరావు 50మంది సిబ్బందితో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ఎటువంటి విద్యుత్ అసౌకర్యం లేకుండా విగ్రహాలు నిమజ్జనోత్సవానికి తరలించారు.

ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల భక్తి పాటలతో ఉత్సాహంగా యువత ఉత్సవాలు నిర్వహించారు. పల్లెల్లో తమ తమ గృహాలలో సైతం వినాయకుని విగ్రహాలకు పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకున్నారు. ప్రతి పల్లెల్లోనూ సంబరాలు అంబరాన్ని అంటాయి. అదేవిధంగా మండలంలోని గొల్లపల్లి గ్రామంలో వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం ట్రాక్టర్‌ను వివిధ రకాల పూలతో అలంకరించి స్వామివారిని అందులో ఏర్పాటు చేసి మేళతాళాల మధ్య డప్పు వాయిద్యాలతో, డిజె సౌండ్ సిస్టమ్‌తో యువకులు పిల్లలు కేరింతలు కొడుతూ వీధుల గుండా ఊరేగించి చెరువులో నిమజ్జనం చేశారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గంగవరపు పుల్లయ్య గ్రామ టిడిపి అధ్యక్షులు గంగవరపు శివరామయ్య, గంగవరపు వెంకయ్య గంగవరపు ప్రసాద్, ఎ.కొండ, తదితరులు పాల్గొన్నారు.

నేతాజీనగర్‌లో అన్నదానం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని 3వ వార్డు కృష్ణా థియేటర్ పక్కన ఉన్న నేతాజీ నగర్‌లో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దిగ్విజయంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ యేట విఘ్నేశ్వరుని విగ్రహం ఏర్పాటు చేసిన తరుణంలో సోమవారం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్సవకమిటీ సభ్యులు కర్నాటి వెంకటరమణ బాబు, కల్లన, కమిటీ సభ్యులు వ్యవహరించగా సిఐ పి.శ్రీనివాసులురెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు గండి.రఘు రామయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు కూనం వెంకట ప్రసాద్, శ్రీనివాసులు, గెరిక బాబు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

విడవలూరులో..

ప్రజాశక్తి-విడవలూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెర వేర్చాలని సోమవారం విడవలూరు అంకమ్మ గుడి వద్ద నుంచి భారీ ర్యాలీతో నినాదాలు చేసుకుంటూ తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ భాను ప్రకాష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ సోమశిలకు ముందు భాగాన ఉన్న అఫ్రాన్ పనులు పూర్తిచేయాలి, రైతులకు స్మార్ట్ మీటర్ల పేరుతో దోచుకుంటున్న మోసాన్ని వెంటనే ఆపేయాలి, అన్నదాత సుఖీభవ అంటూ రైతులకు రూ.20వేలు ఆర్థిక సహాయం అందించాలి, సచివాలయ వ్యవస్థ ప్రభుత్వ వ్యవస్థ రైతులను గుర్తించి ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించాలని కోరారు. రైతులకు మద్దతు ధర నామమాత్రంగా ప్రకటించిన ప్రభుత్వం ఈ సంవత్సరమైనా గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. పెట్రోలు, డీజిల్ రేట్లు పెంచుతూ రైతు నడ్డి విరగ్గొడుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు ఎస్.కె ఖాదర్ మస్తాన్, కౌలురైతు మండల అధ్యక్షులు దేగ అమర్ శేఖర్ రైతు సంఘం మండల కౌలు రైతు సంఘం అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, ఎంపిటిసి కె.మోహన్, తదితరులున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ నెల్లూరు రూరల్ మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎపి రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కౌలు రైతు సంఘం నాయకులు పొట్టే పాలెం చంద్రమౌళి, రైతు సంఘం నాయకులు పూడిపర్తి జనార్దన్, పాదర్తి మస్తానయ్యలు మాట్లాడుతూ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక మోసపూరిత వాగ్దానాలు రైతులకు చేసిందన్నారు.తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, అట్లా అనిల్, రైతు సంఘం నాయకులు మల్లె సింహగిరి, గుడి రవీంద్ర, జానా లక్ష్మీ ప్రసాద్, కౌలు రైతు సంఘం నాయకులు ఎడవల్లి రమణయ్య, పేరతూరు నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీపతి వెంకయ్య, పాదర్తి మస్తానయ్య, అచ్చి అనంతయ్య, శ్రీపతి వెంకట శేషయ్య, పాదర్తి మల్లికార్జున, పేరిచెట్ల రత్నం పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలోని సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు.

ప్రజాశక్తి-వెంకటాచలం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఓడురు వెంకటకృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పొట్టేపాళెం సుధాకర్, షేక్ నజీర్ బాషా, షేక్ సిరాజ్, తుమ్మతాటి వెంకయ్య, ఎల్లగందల వెంకటేశ్వర్లు, పట్టపు కృష్ణ, బిక్కి రవి, ఏనుగంటి సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కోవూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం ఎంపిడిఒ శ్రీహరికి వినతిపత్రం అందించారు. ధర్నాను ఉద్దేశించి జిల్లా, మండల నాయకులు గండవరపు బుజ్జయ్య, ఇంతా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో విజయ్ కుమార్, సురేష్, బట్ట పెద్దబ్బయ్య, కరకంబాకం గోవర్ధన్, తన్నీరు శివ, రత్నమ్మ, నూకలపాటి మోహన్, వవ్వేటి మలికార్జునరెడ్డి, నరసింహ, బాబు, ఈగ హరి, చిన్నమ్మ, పాకం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-అనంతసాగరం : కౌలు రైతు, రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రెండు సంఘాల ఆధ్వర్యంలో మండల డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగల పుల్లయ్య మాట్లాడారు. సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, రైతు సంఘం మండల అధ్యక్షులు రాతకొండ పెంచల నాయుడు, మండల కార్యదర్శి ఉప్పలపాడు మస్తాన్, సత్తార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు, కౌలు రైతులకు ఇచ్చిన వాగ్దానాలనునెరవేర్చాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్యఆధ్వర్యంలో తహశీల్దార్ స్వప్న కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు యేటాపెట్టుబడి సాయం కింద రూ 20వేలు ఇస్తామన్నామన్నారు. తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, వ్యవసాయ సంఘం నాయకులు గంగినే తిరుపతి, నాయకులు, పాల్గొన్నారు.



ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద వెంటనే 20వేల రూపాయలు వాళ్ల ఖాతాకు జమ చేయాలన్నారు. కౌలు రైతుల గుర్తింపు కార్డులు యజమానులు సంతకంతో ప్రమేయం లేకుండా ప్రభుత్వమే జారీ చేయాలన్నారు. సాగు దారులను గుర్తించి వారి పేర్లను ఈ క్రాఫ్ లో నమోదు చేయాలన్నారు.తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పుత్తేటి మల్లికార్జున, సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జునరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తంబి రమణయ్య, ప్రజాసంఘాల నాయకులు పోతంశెట్టి శ్రీనివాసులు, షేక్ జానీబాషా, నన్నం మాధవయ్య, రేకులగుంట అంకయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగదీష్ వర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

జగదీష్‌వర్మ సంతాప సభ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని జన విజ్ఞాన వేదిక సంస్థ స్థాపకులలో ప్రధాన కారకులు, విద్యార్థి నాయకుడు, సైన్స్, అభ్యుదయ ఉద్యమాలలో చురుకుగా ప్రత్యక్షంగా పాల్గొన్న సంస్కర్త, సర్ సి వి రామన్ విద్యా సంస్థ డైరెక్టర్, వర్డ్స్ కాఫీ పొడర్ వ్యవస్థాపకులు నందిగం జగదీశ్వర వర్మ సంస్మరణ సభను కావలి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి వి ఎం ఎన్ ప్రకాశరావు అధ్యక్షత వహించారు. జగదీష్ వర్మ స్నేహితులు, ఓల్డ్ ఎస్.ఎఫ్.ఐ. నాయకులు, వర్మ స్నేహితులు, అభ్యుదయ వాదులు మాల్యాద్రి, ఖాజావలీ, టి.మాల్యాద్రి, కె. హరినారపరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, పి.జానకిరామ్, అరికట్ల సుధాకరరావు, సి.కల్లయ్య, సుబ్బయ్య, తోట వెంకటేశ్వర్లు, దేవినేని వెంకట రమణయ్య, అజిత్ బాబు, జస్టిస్ సాయిప్రసాద్, ఎం.మాలకొండారెడ్డి, డి.రవిప్రకాష్, తదితరులు వర్మతో తమకున్న జ్ఞాపకాలను పంచుకున్నారు. జగదీష్ వర్మ గతంలో మంచి విద్యార్థి నాయకుడిగా జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకుడిగా, అక్షరాస్యతా ఉద్యమ నేతగా, సారా వ్యతిరేక ఉద్యమ సారథిగా సుపరిచితుడన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు ప్రయత్నించారన్నారు. కార్యక్రమంలో ఆయనకు నివాళిగా పట్టణంలోని జన విజ్ఞాన వేదిక సంస్థ సభ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఆయన స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అందరు ఘనంగా అశ్రునివాళి ఘటించారు.

నేటి నుంచి న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-కావలి

న్యాయవాదులకు వ్యతిరేకంగా అడ్వకేట్ యాక్టివ్ 1961 చట్టాన్ని సవరణ చేస్తూ అడ్వకేట్ యాక్ట్ -2023 నూతన సవరణ చట్టాన్ని సవరించడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం నుంచి న్యాయవాదులు నిరసన చేపట్టాలని తీర్మానించారు. సోమవారం కావలి బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో కావలి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాటా సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన న్యాయవాదుల సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సవరణ చట్టం వల్ల న్యాయవాదులకు ఎన్నో కష్టనష్టాలు జరుగుతాయని, కావున దానికి నిరసనగా మంగళవారం నుండి శుక్రవారం 13వ తేదీ వరకు న్యాయవాదులు కావలిలోని అన్ని కోర్టుల విధులను బహిష్కరిస్తూ, ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో కావలి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మిట్టపల జయప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ సి.హెచ్.సునీల్ బాబు, ట్రెజరర్ టి.అభిషేక్, మహిళా కార్యదర్శి జ్యోతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎస్ వి.రాజేంద్రప్రసాద్, ఏ .శేషుప్రసాద్, టి.మల్లికార్జున రావు, ఎం.ఎల్.కామేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు జి.రాజేంద్ర వరప్రసాద్, ఎం.జాకీర్ హుస్సేన్, ఎస్.ఎక్స్.కెనడి, ఐ.సాయి ప్రసాద్,పి. శ్రీనివాసమూర్తి, జి.రామకృష్ణశర్మ, ఎస్.వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు, సి హెచ్.వేణు, నాయబ్ రసూల్, ఎన్.వేణుబాబు, పివి.రమణారెడ్డి, కె.రాధమ్మ, షేక్.మషధ, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

పిల్లలను బడిలో చేర్పించాలి

మాట్లాడుతున్న ఎంఇఒ మస్తాన్‌వలీ

ప్రజాశక్తి-ఉదయగిరి

బడి బయట, డ్రాపౌట్ పిల్లలను బడిలో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి-1 షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. సోమవారం స్థానిక విద్యావనుల కార్యాలయంలో సిఆర్‌ఎంటిలకు బడి బయట, డ్రాప్ అవుట్ పిల్లలు, యుడైస్ ప్లస్ డ్రా బాక్స్‌లోని విద్యార్థుల విషయాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ సిఆర్‌ఎంటిలు తమతమ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని బడి బయట పిల్లలను, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి వయసును బట్టి తగు తరగతులలో చేర్పించాలని తెలిపారు. ప్రతి పాఠశాల యుడైస్ ప్లస్‌లో డ్రా బాక్స్‌లోని విద్యార్థుల జాబితాను తీసుకొని వారు ఎక్కడ ఉన్నారు.. ఏ పాఠశాలలో చదువుతున్నారు.. చదువుతున్నారా.. లేదా.. ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారా.. అనే వివరాలను యుడైస్ ప్లస్‌లో పొందుపరచాలని, యుడైస్ ప్లస్‌లోని జనరల్ ప్రొఫైల్‌లో ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ఇంటిపేరు, విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, ఆధార్ నెంబరు, తల్లిదండ్రుల పేర్లు, అడ్మిషన్ నెంబర్స్ సరిగా ఉన్నావా.. లేవా.. అని చూసుకొని అప్‌డేట్ చేసే విధంగా హెచ్‌ఎంలకు తెలపాలన్నారు. కార్యక్రమం లో సిఆర్‌ఎంటిలు, ఎంఐఎస్ అలీమ్ పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎను కలిసిన సిఐ వెంకట్రావు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌ను సిఐ ఎన్.వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్రావు ఆదివారం రాత్రి ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ఉదయగిరి సర్కిల్ పరిధిలోని సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు మండలాలలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని మహిళల రక్షణే ధ్యేయంగా పని చేయాలన్నారు. గంజాయిని పూర్తిగా కట్టడి చేసి ప్రభుత్వానికి తనకు మంచి పేరు తేవాలని కోరారు.

వినాయక నిమజ్జనంలో అపశృతి

- ట్రాక్టర్ టైరు కింద పడి యువకుడి మృతి

ప్రజాశక్తి-కావలి

వినాయక నిమజ్జనానికి వెళుతూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ టైర్ కింద పడి యువకుడు మతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. కావలి పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన మొగిలి రమేష్ (27) మూడవ రోజు వినాయకుడి నిమజ్జనానికి తుమ్మలపెంట సముద్రానికి వెళుతుండగా, కొనదిన్నె గిరిజన కాలనీ సమీపంలో ట్రాక్టర్ పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. ట్రాక్టర్ టైర్ అతనిపై ఎక్కడంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు రమేష్‌ను హుటాహుటిన కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించగా రమేష్ మృతి చెందాడని వైద్యులు నిర్ధారించి పోస్టుమార్టానికి తరలించారు. ఎంతో ఆనందంగా వినాయక పండుగ జరుపుకొని నిమజ్జనానికి వెళుతూ రమేష్ చనిపో యాడని తెలుసుకున్న కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. రమేష్ బేల్దారి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, మరణించాడని తెలియడంతో ఇందిరా నగర్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి

ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ పథకం కింద సోమవారం వెంగళరావు నగర్ పి.హెచ్.సి.లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ రమ్య మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవానలని, రక్త హీనత లేకుండా చూసుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, గర్భిణులు డాక్టర్ల సలహాలు పాటించాలని, తల్లీ, బిడ్డ ఆరోగ్య సంరక్షిణే తమ బాధ్యత అన్నారు. తదుపరి డాక్టర్ రామ్‌సెంటర్ వారు ఐరన్ పొలిక్ సిరప్‌లు, కాల్షియం, విటమిన్స్ ట్యాబ్లెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, సిఒ ప్రసాద్, సూపర్‌వైజర్ సుగుణమ్మ, ఎ.ఎన్.ఎంలు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

నీటి సమస్యకు పరిష్కారం

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-బిట్రగుంట

కడనూతల చెరువుకు వదిలిన సోమశిల రిజర్వాయర్ నీటితో తడనూతల కోరుపల్లి గ్రామాల్లోని ప్రజలకు కొంతవరకు నీటి కష్టాలు పరిష్కారం అవుతాయని ఎంపిడిఒ వెంకట సుబ్బారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల స్థాయి అధికారులతో కలిసి విశ్వనాథరావుపేటలోని పలు సమస్యలపై తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి కృషి ఫలితంగా సోమశిల రిజర్వాయర్ నుంచి కడనూతల చెరువుకి వచ్చిన నీటిని తాగునీటి అధికారులతో కలిసి పరిశీలించామని, కడనూతల, కోవూరుపల్లి గ్రామస్తుల తాగునీటి వసతులు కొంతమేరకు మెరుగుపడతాయని తెలిపారు. విశ్వనాథరావుపేటలో ముస్లిం మైనారిటీ కాలనీకి రోడ్డు వసతి కావాలని ప్రజలు కోరిన మేరకు ఆ రోడ్డును పరిశీలించామన్నారు. కోవూరుపల్లి గ్రామంలోని మంచినీటి బావిని పరిశీలించి అక్కడ ప్రజలకు తాగునీటి వసతులపై ప్రజలను అడిగి అడిగి తెలుసుకుందామని తెలిపారు. మండలం లోని అన్ని సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు, గ్రామీణ నీటి సరఫరా అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు, విశ్వనాథరావుపేట పంచాయతీ కార్యదర్శి భాషా, కోవూరుపల్లి పంచాయతీ కార్యదర్శులు ప్రసూన, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలి

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-బిట్రగుంట

బచ్చు శంకర్ మృతిపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా ఎరుకల సంఘం పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కావాటి శ్రీనివాసులు పేర్కొన్నారు. బోగోలు మండలం అల్లిమడుగు సంఘానికి చెందిన బచ్చు శంకర్ పాముకాటుతో 2న మృతి చెందిన ఘటనపై దళిత సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి, ఆల్ ఇండియా ఎరుకుల సంఘం పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కావాటి శ్రీనివాసులు, శంకర్ కుటుంబ సభ్యులు, గిరిజనులు సోమవారం తహశీల్దార్ సురేష్ బాబుకు వినతిపత్రం అందజేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లిమడుగు సంగం కుచెందిన బచ్చు శంకర్ (35) సెప్టెంబర్ 2న ఇంటి ముందు రాత్రి నిద్రిస్తున్న సమయంలో పాము కాటు వేయడంతో కుటుంబ సభ్యులు కోవూరుపల్లి ప్రాథమిక వైద్యశాలకు తీసుకొని వెళ్లడంతో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి పాము కాటుకు మందులు లేవని, కావలికి తీసుకొని వెళ్లమని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని, కనీసం ప్రథమ చికిత్స కూడా అందించకుండా బాధితులపై నిర్లక్ష్యంగా నిర్వహించడం సరికాదని తెలిపారు. గిరిజన కుటుంబానికి చెందిన శంకర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఇంటి యజమాని పాముకాటుతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి పోషణ కరువైందని తక్షణమే ఆపద్బాంధవు పథకం కింద ప్రభుత్వం వారికి ఆర్థికసాయం అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.

లడ్డు ధర రూ.67వేలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక మండపాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలకు నైవేద్యంగా పెట్టిన లడ్డూలకు సోమవారం వేలం నిర్వహించారు. నెల్లూరుపాలెం వద్ద ఏర్పాటు చేసిన లడ్డూకు గతేడాది జరిగిన లడ్డూ వేలంలో రూ.60,116లు లభించగా ఈ సారి రూ.67వేలకు వైసిపి నాయకుడు చెరుకూరు శ్రీనివాసులు నాయుడు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా పిడుగురంగయ్య వీధిలో ఏర్పాటు చేసిన లడ్డూను రూ.25వేలకు ఆళ్ల పెద్ద నరసింహులు కైవసం చేసుకున్నారు.

విజయవాడకు రెడ్‌క్రాస్ వైద్య బృందం

ప్రజాశక్తి-కావలి : విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాల నిర్వహణ నిమిత్తం కావలి రెడ్‌క్రాస్ వైద్య సహాయ బృందం సోమవారం లక్షా పదివేల రూపాయల మందులతో సోమవారం విజయవాడకు తరలింది. కావలి రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ విభాగ కన్వీనర్, ప్రథమ చికిత్స శిక్షకుడు బీద లక్మినంద నాయకత్వంలో బయల్దేరిన ఈ బృందానికి కావలి రెడ్‌క్రాస్ ప్రతినిధులు రవిప్రకాష్, కలికి శ్రీహరిరెడ్డి, హరినారపరెడ్డి, బిఎస్ ప్రసాద్, బాలు తదితరులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎ.శ్రీధర్ రెడ్డి, జిల్లా చైర్మన్ పి.చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలలో రెడ్‌క్రాస్ నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరాలలో సేవలందించేందుకు ఔషద రంగంలో అనుభవం ఉన్న వాలంటీర్లను, లక్షకు పైగా విలువైన మందులను పంపామన్నారు. వరద తగ్గిన తరువాత జ్వరాలు, ఇతర అంటువ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం నిర్వహించే శిబిరాలతో పాటు పలులోతట్టు ప్రాంతాలలో రెడ్‌క్రాస్ వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర కమిటీ సూచన మేరకు కావలి రెడ్‌క్రాస్ వాలంటీర్లు వంతులవారీగా సహాయ కార్యక్రమాలలో పాల్గొంటారని వివరించారు. బృందంలో నచికేత్, సాయి కుమార్, వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి తదితరులున్నారు.

In The Debts Recovery Tribunal at Visakhapatnm Gr. & 1st Floor, Sri Narayana Bhavan, Saibaba Street, Dabagardens, D.No.31-31-21, Visakhapatnam-530020.

NOTICE UNDER SEC. 17 OF SECURITIZATION ACT R/W PROVISONS OF THE DEBTS RECOVERY TRIBUNAL ACT AND THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 AS AMENED FORM TIME TO TIME

CASE No.I.A.No.2240 Of 2024
In S.A.No.81/2024

Between:
Mrs. **Shaik Vahida, W/o Md. Khader Nawaz,** D.No. 2-7-100, Parchuri Street, Mypadu Gate, Nawabpeta, SPSR Nellore- 524002, presently residing at D.No.12-3392, Bugga Street, Renugunta, Tirupathi District.
... Petitioner / Applicant

And

1. **Union Bank of India,** represented by its Authorized Officer, Dhanalakshmi Branch, Vaviletipadu Panchayat, Gundlapalem Post, Nellore-2002. ... Respondent

To,
R-2. Mr. **Shaik Khadar Basha, S/o Karimulla,** Plot No.92, Revenu Colony, Kothur, SPSR Nellore. ... Purchaser / Respondents

An application under sec. 17 of the securitization & Reconstruction of Financial Assets & Enforcement of Security Interest act, 2002 has been filed before this tribunal show cause as to why the relief prayed for should not be aranted. You are required to file reply, and counter if any in your defence in the paer book form in two complete sets and produce all the documents and affidavit in your support in the Tribunal personally or through your duly authorized agent or legal practitioner and appear before this Tribunal on **07-10-2024 at 10.30 A.M.** failing which the application shall be heard and decided in your absence. You are further directed to supply advance copy of reply to the SA to the Counsel for the applicant.

Given under my hand and the seal of this Tribunal on this **30th day of August, 2024**

By order of Tribunal
Debts Recovery Tribunal, Visakhapatnm